# Government City College (Autonomous)
# Hyderabad-500002

**(Affiliated to Osmania University)**
**Accredited with B$^{++}$ Grade by NAAC**
https://gdcts.cgg.gov.in/charminar.edu

**Department of Telugu**

## Prerana
## (Student Induction Programme)

## 7th & 8$^{th}$ January 2021

## Objective

Institutions of higher education play an important role in shaping the students as complete individuals, best human resources and responsible citizens to take part in the development of the nation. Students are made aware of the opportunities in the higher education, employment and career opportunities in various fields. These educational institutions aim to increase the necessary internal capacity. As all students who come to higher education institutions attain the age to get the right to vote, these educational institutions are also responsible for developing awareness about civic rights and responsibilities.

In this context, the University Grants Commission (UGC) has formulated some guidelines for conducting an induction program (introduction program) for students entering higher educational institutions for the first time to get acquainted with the new environment, fellow students and faculty.

For the academic year 2020-21, Government City College, the most prestigious institution of higher education in the state of Telangana, organized an online Student Induction Programme “Prerana” on 7th and 8th of January for the newly admitted students.

## Online Seminars’ Proceedings

Prof.Ghanta Chakrapani, Former Chairman, TSPSC and Prof.B.Rajasekhar, Pro-Vice Chancellor, Central University, Hyderabad were the Chief Guests on 7th and 8th and spoke on the Role of Higher Education Institutions in National Development, Social Responsibility of Students and Higher Education-Employment, Job Opportunities, Skills and Challenges.

Prof. Ghanta Chakrapani in his key address on 7$^{th}$ Jan 2021 said that Education should play a key role in achieving social integrity along with national unity. He called on to educate students by imparting the philosophies to make them Universal Mankind. He recalled William Hunter, who was the first to set standard goals for Education. He said that Jyoti Rao Phule, Savitri Bai Phule, Dr.BR.Ambedkar had established ideal schools in India and made knowledge universal.

He also said that educational institutions should widely propagate the constitutional ideals and the spirit of the Telangana movement through the curriculum. Further he expressed his idea of curriculum to be tailored to the local needs. Prof.Chakrapani said that the students should realize that education is not just for employment but for the betterment of the individual and society. The development of the country depends on the development of education. He called for more wisdom to be able to sustain the war than to equip it with the ability to do so.

Dr. V. Vijayalakshmi, Principal of the college, presided over the session. In her presidential note she said that there should be an education system that contributes to the all-round development of the students and curricula should be designed in this direction. Dr.Viplav Dutt Shukla, Vice-Principal, Smt. Avadhanam Sujatha, Head, Dept. of Telugu and other faculty of Govt. City College and other colleges, more than 450 students participated in the program.

Prof.B.Rajasekhar in his key address on 8$^{th}$ January 2021 said that students should just not concentrate on passing out the UG course, but think of acquiring extensive knowledge. He said that students should always understand the national, international, socio-economic, scientific and political developments along with the curriculum. He asked the students to set a goal in the Degree 1$^{st}$ year itself and work towards achieving the goal. He said that habit of reading should be a part of everyday life to fulfill the dreams. Prof.Rajasekhar said that a vertical and horizontal demarcation was brought in between the Social Sciences, Sciences, Commerce & Technology, but students should understand that all the subjects are equally important and decide on courses that suit their taste and work towards a goal.

He advised the students to select Higher Education Institutions of National and International standard for higher studies and strive for admission in them. He said that students can get multifaceted skills by studying at IITs, IISC, JNU, Central Universities and other institutions. He came up with the opinion that all the Government HEIs should have a career counselor or to provide career guidance to the students.

Dr. V. Vijayalakshmi, Principal of the college, presided over the session. Senior faculty members Dr.E.Yadaiah, Dr.J.Ratna Prabhakar and Smt.Avadhanam Sujatha, HoD, Smt.N.Anantha Lakshmi, Smt.B.Catherine, Dr.P.Kamala Sudharani Dept. of Telugu were also present in the webinar along with the other faculty. More than 250 students participated in the webinar and expressed their happiness. They have come up with questions regarding best institutions and mode of preparation to crack civil services.

The online sessions on both the days were coordinated and convened by Dr.J.Neeraja and Dr.Koyi Koteswara Rao from Dept. of Telugu.

# Government City College (Autonomous)
# Hyderabad-500002

**(Affiliated to Osmania University)**
**Accredited with B++ Grade by NAAC**
https://gdcts.cgg.gov.in/charminar.edu

తెలుగు శాఖ

## ప్రేరణ

ఇండక్షన్ ప్రోగ్రాం (పరిచయ కార్యక్రమం)-7,8 జనవరి 2021

విద్యార్థులను సంపూర్ణమైన వ్యక్తులుగా, ఉత్తమమైన మానవ వనరులుగా, ఉన్నతమైన దేశ పౌరులుగా తీర్చిదిద్ది సమాజాభివృద్ధిలో వారిని భాగస్వాములను చేయటంలో ఉన్నత విద్యాసంస్థలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. వివిధ రంగాలలో గల అపరిమితమైన అత్యున్నత విద్య, ఉపాధి, ఉద్యోగావకాశాలను గురించి విద్యార్థులను జాగరూక పరుస్తాయి. అందుకు అవసరమైన అంతర్గత సామర్థ్యాన్ని పెంచడం లక్ష్యంగా ఈ విద్యాసంస్థలు కృషి చేస్తాయి. విద్యార్థులంతా ఓటుహక్కు వయసు కలిగి ఉంటారు కనుక పౌరహక్కులు, బాధ్యతలు గురించి అవగాహన పెంపొందించే బాధ్యతను కూడా ఈ విద్యాసంస్థలు నిర్వర్తిస్తాయి.

ఈ నేపథ్యంలో యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) తొలిసారిగా ఉన్నత విద్యాసంస్థలలో ప్రవేశిస్తున్న విద్యార్థులకు కొత్త పరిసరాలతో, సహ విద్యార్థులు, అధ్యాపకులతో పరిచయం ఏర్పడటానికి ఒక ఇండక్షన్ ప్రోగ్రాం (పరిచయ కార్యక్రమం) నిర్వహించటానికి కొన్ని మార్గదర్శకాలను రూపొందించింది.

2020-21 విద్యాసంవత్సరానికిగాను తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఉన్నత విద్యాసంస్థైన గవర్నమెంటు సిటీ కళాశాల, హైదరాబాదులో ప్రవేశం పొందిన విద్యార్థులకు 2021 జనవరి 7, 8 తేదీలలో కళాశాల పక్షాన ఆన్ లైన్ లో **"ప్రేరణ"** పరిచయ కార్యక్రమం నిర్వహించింది.

7వ తేదీ **ఆచార్య ఘంటా చక్రపాణి**, పూర్వ ఛైర్మన్, TSPSC- **జాతీయ అభివృద్ధిలో ఉన్నత విద్యాసంస్థల పాత్ర, విద్యార్థుల సామాజిక బాధ్యత**

8వ తేదీ **ఆచార్య.బి.రాజశేఖర్,** ప్రో-వైస్ ఛాన్స్ లర్, కేంద్ర విశ్వవిద్యాలయం, హైదరాబాదు- **ఉన్నత విద్య-ఉపాధి, ఉద్యోగావకాశాలు, నైపుణ్యాలు, సవాళ్లు** అనే అంశాలపై మాట్లాడారు.

**7వ తేదీ జరిగిన సదస్సులో** ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆచార్య ఘంటా చక్రపాణి జాతీయ సమైక్యతతో పాటు సామాజిక సమైక్యతను సాధించటంలో విద్య కీలకపాత్ర పోషించాలని అన్నారు. విద్యార్థులు విశ్వమానవులుగా రూపొందడానికి అవసరమైన తాత్త్వికపరిజ్ఞానాన్ని విద్య సమకూర్చాలని,

విలియం హంటర్ తొలిసారిగా విద్యకు ప్రామాణిక లక్ష్యాలను అందించారని అన్నారు. జ్యోతిరావుపూలే, సావిత్రీబాయిపూలే, డా.బి.ఆర్.అంబేద్కర్ భారతదేశంలో ఆదర్శవంతమైన విద్యాలయాలు స్థాపించి, జ్ఞానాన్ని సార్వజనీనం చేశారని అన్నారు. విద్యాసంస్థలు పాఠ్యాంశాల ద్వారా రాజ్యాంగ ఆశయాలను, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని విస్తృతంగా ప్రచారం చేయాలని చెప్పారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలను రూపొందించాలని వివరించారు. విద్య కేవలం ఉపాధికోసం మాత్రమేకాదని, ఉన్నత సమాజ నిర్మాణం కోసమని విద్యార్థులు గ్రహించాలని విశ్లేషించారు. విద్యాభివృద్ధితో దేశాభివృద్ధి ఆధారపడి వుంటుందని వివరించారు. యుద్ధం చేసే సామర్థ్యాన్ని సమకూర్చుకోవటం కంటే యుద్ధాన్ని నిలువరించగలిగే వివేకాన్ని అలవరుచుకోవటం ఎంతో అవసరమని ఆయన పిలుపునిచ్చారు.

కళాశాల ప్రిన్సిపాల్ డా.వి.విజయలక్ష్మి సభకు అధ్యక్షత వహించారు. వారు మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి దోహదపడే విద్యావిధానం కావాలని, ఈ దిశగా పాఠ్యప్రణాళికలను రూపొందిచాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.విప్లవ్ దత్ శుక్లా, తెలుగుశాఖ అధ్యక్షులు శ్రీమతి అవధానం సుజాత, తెలుగు సహాయ ఆచార్యులు డా.జె నీరజ, డా.కోయి కోటేశ్వరరావు, శ్రీమతి యన్.అనంతలక్ష్మి, శ్రీమతి కేథరిన్, డా.కమల సుధారాణి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ అవగాహనా సదస్సు తమకెంతగానో ఉపయోగపడిందని, ఇలాంటి సదస్సులను విరివిగా నిర్వహించాలని విద్యార్థులు తమ స్పందనను తెలియజేశారు.

**8వ తేదీ జరిగిన సదస్సులో** విద్యార్థులు కేవలం ఉత్తీర్ణత కోసం మాత్రమే కాకుండా, విస్తృతమైన జ్ఞానసముపార్జనకోసం నిరంతరం అధ్యయనం సాగించాలని అన్నారు హైదారాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయం ప్రో వైస్ ఛాన్స్ లర్ ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్. పాఠ్యాంశాలతో పాటుగా జాతీయ, అంతర్జాతీయ సామాజిక ఆర్థిక, వైజ్ఞానిక, రాజకీయ పరిణామాలను విద్యార్థులు ఎప్పటికప్పుడు అర్థం చేసుకోవాలని చెప్పారు. నిత్యజీవనవ్యవహారాల్లో పుస్తకపఠనం ఒక భాగం కావాలని, విద్యార్థులు డిగ్రీ ప్రథమ సంవత్సరం నుండే జీవితంలో అత్యున్నతశిఖరాలను చేరుకోవడానికి అవసరమైన నైపుణ్యాలను సంపాదించుకోవాలని వివరించారు. ప్రతిరోజు ఆంగ్లపత్రికలతో పాటు తెలుగు పత్రికల్లోని సంపాదకీయాలను, రీజనింగ్, మెంటలెబులిటీ వంటి అంశాలను విశ్లేషణాత్మక దృష్టితో అధ్యయనం చేస్తే పోటీపరీక్షల్లో విశేషంగా రాణించవచ్చునని రాజశేఖర్ సూచించారు. విద్యార్థులు ఉన్నత చదువుల కోసం అంతర్జాతీయస్థాయి ప్రమాణాలు కలిగిన విద్యాసంస్థలను ఎంపిక చేసుకొని, అందులో ప్రవేశం పొందటానికి కృషి చేయాలని అన్నారు. న్యూఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ కేంద్ర

విశ్వవిద్యాలయం తదితర విద్యాసంస్థల్లో విద్యనభ్యసించడంవల్ల విద్యార్థులు బహుముఖీనసామర్థ్యాలను పొందవచ్చునని ఆయన అన్నారు. ప్రభుత్వ ఉన్నత విద్యాసంస్థలు ఆన్ లైన్ ద్వారా కెరీర్ గైడెన్స్ ను అందించాలని సూచించారు. సైన్స్, కామర్స్, టెక్నాలజిలతోపాటు సామాజికశాస్త్రాలు కూడా విలువైనవేనని, విద్యార్థులు తమ అభిరుచికి అనుకూలమైన కోర్సులను నిర్ణయించుకొని, లక్ష్యానుకూలంగా పరిశ్రమించాలని ఆచార్య రాజశేఖర్ అన్నారు.

కళాశాల ప్రిన్సిపాల్ డా.వి.విజయలక్ష్మి సభకు అధ్యక్షత వహించారు. సిటీ కళాశాలలో 'కెరియర్ గైడెన్స్ సెల్' ఏర్పాటు చేసి 'సివిల్ సర్వీస్'తో పాటు వివిధ పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళాశాల సీనియర్ అధ్యాపకులు డా. యాదయ్య, డా.రత్న ప్రభాకర్, తెలుగుశాఖ అద్యక్షులు శ్రీమతి అవధానం సుజాత, శ్రీమతి కేథరిన్, డా.కమల సుధారాణి, శ్రీమతి అనంతలక్ష్మి తదితరులు కార్యక్రమంలో మాట్లాడారు.

రెండు రోజుల ఆన్ లైన్ సదస్సులను తెలుగు శాఖ సహాయ ఆచార్యులు డా.జె.నీరజ, డా.కోయి కోటేశ్వరరావు సమన్వయం చేశారు.

ప్రభుత్వ సిటీ కళాశాల, హైదరాబాద్

# ప్రేరణ

## అవగాహన సదస్సు-1

అంశము:

**జాతీయాభివృద్ధిలో ఉన్నత విద్యాసంస్థల పాత్ర**
**విద్యార్థుల సామాజిక బాధ్యత**

సమయం

**7 జనవరి 2021**

ఉ. 10:30 నుండి
మ. 12:30 వరకు

వేదిక

ZOOM



అధ్యక్షులు
**డా.వి.విజయలక్ష్మి**
ప్రిన్సిపాల్

Meeting ID: 897 865 3019



ముఖ్యఅతిథి, వక్త
**ప్రొ. ఘంటా చక్రపాణి**
టి.ఎస్.పి.ఎస్.సి. మాజీ ఛైర్మన్


Passcode: gcc12345

నిర్వహణ

శ్రీమతి ఎ.సుజాత
డా.జె. నీరజ
డా. కమల సుధారాణి


శ్రీమతి ఎస్.అనంతలక్ష్మి
డా.కోయి కోటేశ్వరరావు
శ్రీమతి కేథరిన్

తెలుగు విభాగం



**Prof.Ghanta Chakrapani  addressing the students online**






# 'Education plays key role in achieving social integrity'

CITY BUREAU
Hyderabad

Education should play a key role in achieving social integrity along with national unity, said Prof Ghanta Chakrapani, former Chairman, Telangana State Public Service Commission.

Speaking in a webinar on 'Role of Higher Educational Institutions in National Development - Social Responsibility of Students' organised by the Department of Telugu, Government City College, Prof essor Chakrapani called on to educate students by imparting the philosophies to make them universal mankind. He said educational institutions should widely propagate the constitutional ideals and the spirit of Telangana movement through the curriculum and expressed his idea of curriculum to be tailored to the local needs.

**Former TSPSC chief says educational institutions should propagate spirit of Telangana movement through curriculum**

College principal Dr V Vijayalakshmi said there should be an education system that contributes to all-round development of the students and curricula should be designed in this direction. College vice-principal Dr Viplav Dutt Shukla, Department of Telugu Head, A Sujatha, faculty and around 450 students attended the webinar.

ప్రభుత్వ సిటీ కళాశాల, హైదరాబాద్

# ప్రేరణ

## అవగాహన సదస్సు-2

అంశము:

**ఉన్నత విద్య - ఉపాధి, ఉద్యోగావకాశాలు,**
**నైపుణ్యాలు, సవాళ్ళు**

సమయం

**8 జనవరి 2021**

ఉ. 10:30 నుండి
మ. 12:30 వరకు

వేదిక

ZOOM



అధ్యక్షులు

**డా.వి.విజయలక్ష్మి**

ప్రిన్సిపాల్



ముఖ్యఅతిథి, వక్త

**ప్రొ. బి.రాజశేఖర్**

ప్రొ వైస్ ఛాన్సలర్
కేంద్ర విశ్వవిద్యాలయం,హైదరాబాద్


నిర్వహణ

శ్రీమతి ఎ.సుజాత
డా.జె. నీరజ
డా. కమల సుధారాణి

శ్రీమతి ఎన్.అనంతలక్ష్మి
డా.కోయి కోటేశ్వరరావు
శ్రీమతి కేథలిన్

తెలుగు విభాగం


Recording...


Recording...
Speaker View
Participants (225)
Find a participant
Dr. V. Vijaya Lakshmi
Dr. Kamala Sud...
Avadhanam Suj...
Kavali Narendhar
Koteshwara Koyi
Ganesh xoxo
M Sharath 2058...
Catherina Reena
Mahesh
SWETHA
shiva varun
TI2035210079 S...
Thota shivakum...
M.swetha(mscs)
K. Shiva Shankar
Rajkamal hep
Kolthuri Yashwa...
krishna mudiraj
Viplava sri
Invite
Mute All
Chat
Anybody know Praveen Kumar Sir
IPS praveev kumar sir
please don't chat
To: Everyone
Type message here...
Stop Video
Security
Participants
Chat
Share Screen
Pause/Stop Recording
Reactions
More
End

# 'సామాజిక సమైక్యతాసాధనలో విద్య కీలక పాత్ర పోషించాలి'

చార్మినార్: జాతీయ సమైక్యతతో పాటు సామాజిక సమైక్యతను సాధించడంలో విద్య కీలక పాత్ర పోషించాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ పూర్వ చైర్మన్ ఆచార్య ఘంటా చక్రపాణి అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాలలో గురువారం తెలుగు శాఖ ఆధ్వర్యంలో జాతీయ అభివృద్ధిలో ఉన్నత విద్యా సంస్థల పాత్ర, విద్యార్థుల సామాజిక బాధ్యత అనే అంశంపై జరిగిన అంతర్జాతీయ సదస్సులో ముఖ్య అతిథిగా చక్రపాణి పాల్గొని మాట్లాడారు. జ్యోతిరావు పూలే, సావిత్రిభాయి పూలే, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ భారతదేశంలో ఆదర్శవంతమైన విద్యాలయాలను స్థాపించి జ్ఞానాన్ని అందరికీ పంచారని తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.విజయ లక్ష్మీ మాట్లాడుతూ... విద్యార్థుల సర్వతోముకాభివృద్ధికి దోహద పడే విద్యా విధానం కావాలన్నారు. ఈ దిశగా పాఠ్య పుస్తకాలను, ప్రణాళికలను రూపొందించాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విప్లవ్ దత్ శుక్లా, తెలుగు శాఖ అధ్యక్షురాలు అవధానం సునీత, తెలుగు సహాయ ఆచార్యులు డాక్టర్ జె.నీరజా, డాక్టర్ కోయి కోటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం అధ్యయనం చేయాలి

**చార్మినార్:** విద్యార్థులు కేవలం ఉత్తీర్ణత కోసమే కాకుండా విస్తృతమైన జ్ఞానసముపార్జన కోసం నిరంతరం అధ్యయనం చేయాలని హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయం ప్రొ వైస్ ఛాన్సలర్ ఆచార్య బెల్లకొండ రాజశేఖర్ సూచించారు. ప్రభుత్వ సిటీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో "ఉన్నత విద్య–ఉపాధి, ఉద్యోగ అవకాశాలు" అనే అంశంపై జరిగిన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠ్యాంశాలతో పాటు జాతీయ, అంతర్జాతీయ, సామాజిక, ఆర్థిక, వైజ్ఞానిక, రాజకీయ పరిణామాలను విద్యార్థులు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. నిత్య జీవితంలో పుస్తక పఠనం కూడా ఓ భాగం కావాలన్నారు. ప్రతిరోజూ ఆంగ్ల పత్రికతో పాటు తెలుగు పత్రికల్లో సంపాదకీయాలను రీజనింగ్, మెంటల్ ఎబిలిటీ వంటి అంశాలను విశ్లేషణాత్మకత దృష్టితో అధ్యయనం స్తే పోటీ పరీక్షల్లో రాణించవచ్చున్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.విజయలక్ష్మి మాట్లాడుతూ... సిటీ కళాశాలలో కెరీర్ గైడెన్స్ సెల్‌ను ఏర్పాటు చేసి సివిల్ సర్వీసుతో పాటు వివిధ పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. కళాశాల సీనియర్ అధ్యాపకుడు డాక్టర్ యాదయ్య, డాక్టర్ రత్న ప్రభాకర్, తెలుగు శాఖ అధ్యక్షురాలు అవధానం సునీత, డాక్టర్ జె.సి రజ, డాక్టర్ కోయి కోటేశ్వర్‌రావు, డాక్టర్ కమలా సుధా రాణి, కేథరిన్, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.